నేటి దినపత్రిక
సూర్య
కర్నూలు | నంద్యాల
ఆదివారం | 10 డిసెంబర్ 2023 | పేజీలు 8


మహానందీశ్వర స్వామికి శంఖాలతో జలాన్ని తీసుకు వెళ్తున్న దృశ్యం

### మహానందీశ్వరునికి దక్షిణావృత

# శంఖాభిషేకం

**మహానంది, మేజర్ న్యూస్ :**

మహానంది క్షేత్రంలో వెలసిన శ్రీ మహానందీశ్వర స్వామివారికి ఘనంగా దక్షిణావృత శంఖాభిషేకాన్ని నిర్వహించారు. శనివారం తమిళనాడు రాష్ట్రానికి చెందిన ధర్మశాస్త్ర కాశీ యాత్ర కమిటి ఆధ్వర్యంలో 121 మంది ప్రముఖ ఆగమ పండితులు అరుర శివం ఆధ్వర్యంలో ఈ అభిషేకాన్ని నిర్వహించారు. ఆలయ వేద పండితులు రవిశంకర అవధాని, ఆలయ ఈఓ కాపు చంద్రశేఖర్ రెడ్డిలు పాల్గొని ఈ అభిషేకాన్ని వేద పండితుల వేద మంత్రాలతో ఘనంగా నిర్వహించారు. ముందుగా అలంకార మండపంలో స్వామివారి ఉత్సవ మూర్తిని ప్రత్యేకంగా అలంకరించి దక్షిణావృత శంఖాలను లింగాకారంలో అమర్చిప్రత్యేక హోమాలు, పూజలు నిర్వహించారు. ఆలయ ప్రదక్షణగా వెళ్లి పూజలు నిర్వహించారు.

# కార్తీక పరవశం..!



- శ్రీగిరిపై కార్తీక భక్తుల సందడి
- శ్రీశైల క్షేత్రంలో కొనసాగుతోన్న భక్తుల రద్దీ.. శోభిల్లుతోన్న మల్లన్న సన్నిధి
- చివరి వారానికి కార్తీక మాసోత్సవాలు

**శ్రీశైలం, మేజర్‌న్యూస్:**

శ్రీశైల క్షేత్రంలో కార్తీక భక్తుల రద్దీతో సందడి వాతావరణం నెలకొంది.కార్తీక దీపారాధనలతో శ్రీశైలమల్లన్న సన్నిధి శోబిల్లుతోంది.ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటు పొరుగురాష్ట్రాల భక్తులు సైతం అధిక సంఖ్యలో తరలివస్తుండడంతో క్షేత్రంలో కార్తీక రద్దీ కొనసాగుతోంది



.కార్తీక మాసం చివరి శని, ఆది, సోమ వారాలు కావడంతో భక్తుల తాకిడిదృష్ట్యా దేవస్థానం అధికారులు ముందస్తు ప్రణాళికను అమలు చేస్తూ భ్రమరాంబ మల్లి కార్జున స్వామి వార్ల ఉభయ దేవాలయాలో



మిగతా 2లో


సూర్యనంది క్షేత్రంలో పూజలు నిర్వహిస్తున్న శాంభవి

### సూర్యనంది క్షేత్రంలో

# శాంభవి పూజలు

**మహానంది, మేజర్‌న్యూస్ :**

దలైలామా శిష్యురాలుగా పేరుగాంచిన శాంభవి సూర్యనంది క్షేత్రం లో పూజలు నిర్వహించారు. శనివారం ఆమె సూర్యనందిలో వెలిసిన శ్రీ పార్వతీ పరమేశ్వరులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గతంలో తన చిన్న వయస్సులో ఇదే సూర్యనంది క్షేత్రంలో ఆధ్యాత్మిక వేత్తగా, దలైలామా శిష్యురాలుగా దేశ స్థాయిలో పేరుగాంచారు. కొన్ని సంవత్స రాలుగా ఇక్కడి నుంచి వెళ్లిపోయిన ఆమె తిరిగి క్షేత్రానికి రావడంతో ప్రత్యేకత సంచరించుకుంది. ఆమెను చూడటానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తరలివచ్చారు. ఆలయ అర్చకులు ఆమెకు వేద ఆశీర్వచనాన్ని అందించారు.


గ్రామస్తులతో చర్చిస్తున్న దృశ్యం

### ఉపాధి కల్పన...

# కంప్యూటర్ శిక్షణ

బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

ఉపాధి పొందిన కుటుంబాల్లో కనిపిస్తున్న ఆనందం మాటల్లో వర్ణించలేనిదంటున్న బుట్టా రేణుక

బుట్టా ఫౌండేషన్ ఈ కార్యక్రమాలను కొనసాగిస్తుంది

**కర్నూలు, మేజర్‌న్యూస్ :**

ఉద్యోగం కోసం కళ్లు కాయలు కాచేలా ఎదురు చూడడం యువతకు తప్పనిసరైంది. ఉద్యోగాల భర్తీ కోసం ప్రభుత్వం ఇచ్చే నోటిఫికేషన్ల కోసం ఎదురు చూడడం, ఉద్యోగ సాధనలో అవసరమైన శిక్షణ కోసం ఎంత ఖర్చు చేసేందుకైనా వారు వెనుకాడడం లేదు. తల్లిదండ్రులు అప్పులు చేసి పిల్లలను శిక్షణ కోసం పంపిస్తున్నారు. అయినా ఉద్యోగాలు దొరక్క ఆత్మహత్యలు చేసుకుంటున్న యువత అడుగడుగునా కనిపిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఉపాధి కల్పనే లక్ష్యంగా ఉచిత శిక్షణ ఇవ్వడంతో పాటు ఉపాధి చూపించేందు కు ఎవరైనా ముందుకొస్తే యువత ఆనందాన్ని



కొలవడానికి ఎలాంటి సాధనాలుండవనడంలో అతిశయోక్తి ఎంత మాత్రం లేదు. బుట్టా ఫౌండేషన్ ఇప్పుడు ఆ పని చేస్తోంది. కర్నూలు మాజీ ఎంపి బుట్టా రేణుక ఆధ్వర్యంలోని బుట్టా ఫౌండేషన్ కర్నూలు నగరంలో

మిగతా 2లో

### కలుషిత నీరు తాగి

# 8 మందికి అస్వస్థత

**దేవనకొండ, మేజర్ న్యూస్ :**

మండలంలోని దేవనకొండ గ్రామంలో కలుషిత నీరు తాగి 8 మంది అస్వస్థతకు గురైన సంఘటన శనివారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు గత కొన్ని రోజులుగా గ్రామంలోకి సరఫరా అవుతున్న నీరు కలుషితమై సరఫరా అవుతున్నాయని విన్నవించినప్పటికీ ఏ ఒక్కరు స్పందించడం లేదని ఇందులో భాగంగానే నేడు గ్రామంలోని పాత మార్కెట్, యర్రగోటి వీధులలోని 8 మంది కలుషిత నీటి వలన అస్వస్థతకు గురి కావడమే కాక అందులో ఇద్దరి పరిస్థితి

మిగతా 2లో


మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూలు తరలిస్తున్న దృశ్యం

# ఉపాధి కల్పన ... కంప్యూటర్ శిక్షణ

(మొదటిపేజీ తరువాయి)

యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా కంప్యూటర్ రంగంలో ఉచిత శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని గత కొంత కాలంగా నిర్వహిస్తోంది. కంప్యూటర్ రంగంలో ఉపాధి అవకాశాలు దండిగా ఉన్న నేపథ్యంలో ఆ వైపుగా శిక్షణ ఇస్తే వారికి ఉపయోగకరంగా ఉంటుందన్న ఆలోచనను ఆచరణలో పెడుతోంది బుట్టా ఫౌండేషన్. ఈ వైపుగానే కాకుండా అనేక సేవా కార్యక్రమాలను చేస్తోన్న బుట్టా ఫౌండేషన్ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మార్గదర్శనం చేసేందుకు సొంత ఖర్చులతో సిబ్బందిని ఏర్పాటు చేసింది. వారు రోగులు ఏ వార్డుకు ఎటు వెళ్లాలి, ఎక్కడ ఎలాంటి వసతుంటాయి? అన్న విషయాలను తెలియజేస్తూ చేస్తున్న సేవలు విలువకట్టలేనివనే చెప్పాలి.

నిరుద్యోగ యువతకు చేయూతనివ్వాలన్న లక్ష్యంతోనే ఉచిత కంప్యూటర్ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించామని మాజీ ఎంపి బుట్టా రేణుక ఈ సందర్భంగా చెప్పారు. తమ వంతు సామాజిక బాధ్యతగా ఈ పని చేస్తున్నామని, ఈ శిక్షణతో నిరుద్యోగులకు ఉపాధి లభిస్తే వారి కుటుంబాల్లో కలిగే ఆనందాన్ని ఊహించుకుంటేనే కొండంత సంతృప్తి మిగులుతుందని ఆమె అన్నారు. బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణతో పాటు ప్రైవేట్ రంగంలో వారికి అవకాశాలను చూపించేందుకు కూడా సహకరిస్తున్నామని ఆమె చెప్పారు. ఇప్పటికే తమ సంస్థ ద్వారా శిక్షణ పొందిన యువత ఉద్యోగాల్లో కుదురుకుంటున్నారని, ఇది తనకు మాటల్లో చెప్పలేని ఆనందాన్ని కలిగిస్తోందని, చేస్తున్న ఖర్చుకు మంచి ఫలితం దక్కుతోందని ఆమె పేర్కొన్నారు. తాను పార్లమెంట్ సభ్యురాలిగా పోటీ చేసేందుకు ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన సమయంలో ఈ ప్రాంతంలో నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించానని, తన పదవిలో ఉన్నంత కాలం నిరుద్యోగాన్ని పారద్రోలేందుకు అవసరమైన పథకాలను తీసుకువచ్చేందుకు కృషి చేశానని, పదవిలో ఉన్నా లేకుండా వారికి అండగా ఉండడమే లక్ష్యంగా ఉచిత కంప్యూటర్ శిక్షణను ఇప్పిస్తున్నామని ఆమె చెప్పారు.

**శిక్షణ కోసం ఎదురు చూస్తున్న సమయంలో అండగా నిలిచిన బుట్టా ఫౌండేషన్**

**: కళ్యాణి, వెల్దుర్తి**



బికామ్ చదివి ఉద్యోగ ప్రయత్నాలు చేస్తోంటే ఎక్కడికెళ్లినా కంప్యూటర్‌లో శిక్షణ పొందారా? ట్యాలీ లాంటి సాఫ్ట్‌వేర్‌లో అనుభవం ఉందా? అన్న ప్రశ్నలు ఎదురయ్యాయి. బికామ్ చదవడమే గగనమనుకుంటే మళ్లీ కంప్యూటర్ శిక్షణ అసాధ్యమన్న పరిస్థితికి వచ్చాను. ఆ సమయంలో తెలిసింది బుట్టా ఫౌండేషన్ వారు ఉచితంగా శిక్షణ ఇప్పిస్తున్నారని. ఇది చాలా ఆనందాన్నిచ్చింది. వెంటనే కర్నూలుకు వెళ్లి బుట్టా ఫౌండేషన్ ప్రతినిధులను కలిసాను. వారు ఉచితంగా శిక్షణ ఇప్పిస్తామని చెప్పారు. దీంతో నా ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఇప్పుడు ఉద్యోగం దొరుకుతుందన్న భరోసా దొరికింది.

**ఉద్యోగ సాధనలో ఉపయోగకరం ఈ శిక్షణ**

**: త్రిష, కృష్ణాపురం**



బుట్టా ఫౌండేషన్ కంప్యూటర్ రంగంలో ఉచితంగా ఇస్తోన్న శిక్షణ ఉద్యోగ సాధనలో ఎంతగానో ఉపయోగపడుతుంది. డి గ్రీ చదివి ఉద్యోగ సాధన కోసం ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితిలో ఉండగా పత్రికల్లో వచ్చిన ఉచిత కంప్యూటర్ శిక్షణ ప్రకటనను చూసి ఉచిత శిక్షణలో చేరాను. కంప్యూటర్ రంగంలో నిపుణులైన, అనుభవజ్ఞులైన వారిచే శిక్షణ ఇప్పిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన వారికి కూడా సులభంగా అర్థమయ్యేలా నిపుణులు కంప్యూటర్‌లో శిక్షణ ఇస్తున్న తీరు అద్భుతం. శిక్షణ తర్వాత సులభంగా ఉద్యోగం సంపాదించుకోగలనన్న న మ్మకం కలుగుతోంది.

**బుట్టా ఫౌండేషన్ సహకారం మరువలేనిది**

**: జయరాముడు, ఓర్వకల్లు**



ఇంటర్మీడియట్ చదివి ఉపాధి దొరక్క రోజువారీ కూలీకి వెళుతున్నా. ఉపాధితో పాటు నేటి ప్రపంచంలో దేనికైనా కంప్యూటర్‌పై అవగాహన ఉండాలన్నది అందరూ చెబుతున్న మాట. రోజు వారీ కూలీ పని చేసుకుంటున్న నేను కంప్యూటర్‌లో శిక్షణ పొందేందుకు డబ్బు ఖర్చు పెట్టుకునే పరిస్థితి లేదు. కంప్యూటర్‌లో శిక్షణ పొందాలన్న కలను నెరవేర్చుకోవడం ఎలా? అనుకుంటున్న నాకు చీకట్లో దీపంలా బుట్టా ఫౌండేషన్ కనిపించింది. వారు ఉచితంగా ఇస్తున్న కంప్యూటర్ శిక్షణలో చేరాను. బుట్టా ఫౌండేషన్ అందిస్తున్న సహకారాన్ని మరువలేను.

**మంచి భవిష్యత్తు దొరుకుతుంది**

**: సోమన్న, గోరంట్ల గ్రామం**



నిరుద్యోగిగా ఉపాధి కల్పన కోసం అవసరమైన శిక్షణ పొందేందుకు డబ్బులు ఖర్చు పెట్టుకోలేక సతమతమవుతూ వచ్చాను. తాజా పరిస్థితుల్లో కంప్యూటర్‌లో శిక్షణ పొందితే ఉపాధి దొరకడం అంత కష్టమేమీ కాదన్నది తెలిసినా ఖర్చు చేసి శిక్షణ పొందే ఆర్థిక పరిస్థితి లేక ఖాళీగా ఉంటున్నాను. ఇలాంటి పరిస్థితిలో బుట్టా ఫౌండేషన్ వారు ఉచితంగా కంప్యూటర్‌లో శిక్షణ ఇప్పిస్తున్నారని, అవసరమైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మార్గదర్శనం కూడా చేస్తున్నారని తెలిసి ఉచిత కంప్యూటర్ శిక్షణలో చేరాను. ఇప్పుడు మంచి భవిష్యత్తు దొరుకుతుందన్న నమ్మకం కలుగుతోంది.

## ఫుట్‌బాల్ పోటీలు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** నగరంలో శనివారం బ్లూ క్లబ్స్ గ్రౌస్రూట్, కర్నూలు జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్-7, 10, 12 బాలబాలికలకు ఫుట్‌బాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలుగా రిడ్జ్ పాఠశాల జట్లు అన్ని విభాగాల్లో నిలిచాయి. అనంతరం జట్లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి వై.శ్రీనివాసులు, వైస్ ప్రెసిడెంట్ మహేష్, విజయ కుమార్, సాయి, చంద్రశేఖర్, రాజు, పాల్, రాజశేఖర్, బ్రహ్మకుమార్, బాష పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న దృశ్యం

కలుషిత నీరు తాగి

## 8 మందికి అస్వస్థత

(మొదటిపేజీ తరువాయి)

విషమంగా ఉండటంతో స్థానిక వైద్య సిబ్బంది మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న వైద్యాధికారులు ప్రస్తుతం గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి పరిస్థితులను తెలుసుకుంటున్నారు. స్థానిక సంబంధిత అధికారుల నిర్లక్ష్య కారణంగానే నిత్యం గ్రామంలో ఇలాంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని గ్రామస్తులు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**కలుషిత నీటి వలనే అస్వస్థతకు గురయ్యారు : సిహెచ్‌ఒ భాగ్యలక్ష్మి**

కలుషిత నీరు తాగడం వలనే దేవనకొండ గ్రామంలో శనివారం 8 మంది అస్వస్థతకు గురయ్యారని సిహెచ్‌ఒ భాగ్యలక్ష్మి విలేఖరులకు తెలిపారు. అందులోఇద్దరిని మెరుగైన చికిత్స అవసర నిమిత్తం కర్నూలుకు తరలించామన్నారు. స్థానిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఆయా వీధులలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి చికిత్సలు అందిస్తున్నామని పేర్కొన్నారు.



వైద్య శిబిరంలో వైద్య సిబ్బంది

# కార్తీక పరవశం...!



(మొదటిపేజీ తరువాయి)



భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్వామిఅమ్మవార్ల దర్శన భాగ్యం కలిగేలా చర్యలు చేపట్టారు. భక్తులను వేకువజామునే పవిత్ర పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామి,అమ్మవార్లలను దర్శించుకుని కార్తీక దీపాలను వెలిగించి మొక్కులను తీర్చుకుంటు న్నారు. కార్తీక మాసం సందర్భంగా ప్రతిరోజు ఆలయ ధ్వజస్తంభానికి ఆకాశదీపాన్ని ప్రత్యేక పూజలు నిర్వహించి ఏర్పాటు చేస్తున్నారు. స్వామి,అమ్మవార్ల దర్శనాలు, ఆర్జిత సేవల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆయా విభాగాల అధికారులు ప్రత్యేక విధులతో తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఉభయదేవాలయ వేళల్లో మార్పునకు అనుగుణంగా తెల్లవారు జామున 3.30 గంటలకే ఆలయ ద్వారాలు తెరచి స్వామి అమ్మవార్లకు దేవస్థాన సర్కారీ సేవలు నిర్వహించి తదుపరి భక్తులకు దర్శనాలు,ఆర్జిత సేవలకు వీలు కల్పిస్తున్నారు. కార్తీక మాసం ముగుస్తుండటంతో రద్దీ పెరుగుతోన్న నేపథ్యంలో ఉభయ దేవాలయ పరిధిలో ఉచిత,శీఘ్ర, అతిశీఘ్ర దర్శన క్యూలైన్లు భక్తులతో నిండిపోతున్నాయి. ఈ క్రమంలో అధిక సంఖ్యలో భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నట్లు అంచనా. రద్దీని దృష్టిలో ఉంచుకుని స్వామిఅమ్మవార్ల దర్శనార్థం అధిక సమయంపాటు వేచి ఉన్న భక్తులకు ఉపశమనార్థం క్యూలైన్లోని భక్తులకు అల్పాహారం అందజేశారు.








**సాంస్కృతిక కార్యక్రమాలు :** కార్తీకమాసోత్సవాల సందర్భం గా శ్రీశైల దేవస్థానంలో పలు ధార్మిక,సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. శ్రీశైల దేవస్థానం, జాతీయ పరిశోధన శిక్షణ కేంద్రం, దక్షిణ ప్రాంతీయ కేంద్రం, బెంగళూరు వారి సంయుక్త నిర్వహణలో శనివారం సాయంత్రం దామోర్ల కనక విజయలక్ష్మి నటరాణి కూచిపూడి డాన్స్ అకాడమీ, నరసాపురం, సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కార్యక్రమంలో వై.వెంకటేశ్వర్లు భాగవతార్, తిరుపతి వారిచే శివలీలలు హరికథాగానం కార్యక్రమాలు భక్తులనుఆకట్టుకున్నాయి.





**శ్రీశైలం ఘాట్ రోడ్డులో భారీగా ట్రాఫిక్ జామ్ :** శ్రీశైలంలో రహదారులు వాహనాల రాకపోకలతో కిక్కిరిసిపోయాయి. కార్తీకమాసం మరో రెండు రోజుల్లో ముగుస్తుండటంతో శనివారం క్షేత్రానికి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. రామయ్య మలుపు నుంచి హటకేశ్వరం వరకు సుమారు 6 కి.మీ వరకు భారీగా భక్తుల వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులు ట్రాఫిక్ను క్రమబద్ధీకరించారు.





# పీజీఎస్ ఆర్గానిక్ సర్టిఫికేషన్‌పై అవగాహన




అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులను చిన్న, చిన్న గ్రూపులుగా ఏర్పాటు చేసి వారికి పీజీఎస్ ఇండియా ఆర్గానిక్ సర్టిఫికేషన్ ఇప్పించాలని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ చంద్రశేఖర్ తెలిపారు. నగరంలోని మెక్లిన్ ట్రైనింగ్ సెంటర్‌లో ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. గుంటూరు నుంచి జూమ్ మీటింగ్ ద్వారా ప్రభాకర్, చక్రాల చంద్రశేఖర్ మాట్లాడారు. కన్సల్టెంట్ రాజేశ్వర్, లక్ష్మయ్య, ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ సందీప్‌కుమార్, నేచురల్ ఫామింగ్ అసోసియేట్ మల్లికార్జున స్వాములు ట్రైనింగ్ ఇచ్చారు. ఆర్గానిక్ సర్టిఫికేషన్ రైతులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. రైతులు ప్రకృతి వ్యవసాయం చేయడానికి ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో నేచురల్ ఫార్మింగ్ అసోసియేట్స్ జగదీష్, భుజేశ్వరుడు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.




బకాయిలు వసూలు చేస్తున్న దృశ్యం

## భవన అనుమతి ఫీజులు వసూలు

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** కర్నూలు నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక అధికారులు శనివారం ప్రజల నుంచి భవన అనుమతి ఫీజు బకాయిలను లోక్‌అదాలత్ ద్వారా వసూలు చేశారు. డిప్యూటీ సిటీ ప్లానర్ మోహన్‌కుమార్, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు రంగస్వామి, శశిలత, బిల్డింగ్ పర్యవేక్షకులు మంజులమ్మ, శబరీష్, మస్రత్‌అలీఖాన్ బకాయిలు వసూలు చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్‌ప్లానింగ్ సీనియర్ అసిస్టెంట్ సుబ్బన్న, జూనియర్ అసిస్టెంట్లు భార్గవ్, నరసింహులు, ఖాశీం, వార్డు ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి



మాట్లాడుతున్న లోకేష్

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలను వెంటనే ప్రభుత్వం చెల్లించాలని పీఆర్‌టీయూ జిల్లా కార్యదర్శి అంగడి లోకేష్ కోరారు. శనివారం ఆయన తుగ్గలిలో విలేఖరులతో మాట్లాడారు. ఉపాధ్యాయులకు రావాల్సిన ఏపీజీఎల్ఐ, పీఎఫ్, సరెండర్ లీవ్‌లకు సంబంధించి బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. ఉపాధ్యాయ ఉద్యోగులకు సంబంధించిన డీఏలను వెంటనే ఇవ్వాలన్నారు. పాఠశాలల్లో నాడు-నేడు పనుల నిర్వహణ బాధ్యతను ఉపాధ్యాయులకు అప్పగించకూడదన్నారు.

## ఘనంగా వైఎస్.భారతి జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే

**కోడుమూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ కేంద్రమైన కోడుమూరు పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో శనివారం వైఎస్ భారతి పుట్టిన రోజుల వేడుకలను జరుపుకున్నారు. ముందుగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్‌చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధాకర్ మాట్లాడుతూ వైఎస్.భారతి ఎటువంటి సమస్యనైనా పరిష్కరించడంలో దిట్ట అన్నారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు లాయర్ ప్రభాకర్, బలరామ్, వర్కురు అయ్యన్న, పూలకుర్తి సత్యరెడ్డి, దయాకర్, సోమశేఖర్ పాల్గొన్నారు.

## జిల్లా వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ

**గడివేముల, మేజర్‌న్యూస్ :** గడివేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను శనివారం జిల్లా వైద్యాధికారి వెంకటరమణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యశాలకు వచ్చిన రోగులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైద్యశాలలో పలు రికార్డులు తనిఖీ చేసి వైద్యులకు పలు సూచనలు అందజేశారు. మందుల స్టాక్ పై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని వైద్యశాలకు వచ్చిన రోగుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని సిబ్బందికి సూచించారు.



సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి

# హత్యపై వీడని సస్పెన్స్

- హత్యచేసింది ఒక్కరా..? ముగ్గురా..? అని ప్రజల్లో అనుమానాలు
- ముద్దాయి అరెస్టుపై ప్రజల్లో అయోమయం



ముద్దాయిని అరెస్టు చేసిన (ఫైల్ ఫోటో)

**కోసిగి, మేజర్‌న్యూస్:** కోసిగి గ్రామంలో యువకుడి హత్య ఇప్పటికి గ్రామస్తుల్లో సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది. జిల్లెడాకుల నాగరాజు అనే యువకుడిని అదే గ్రామానికి చెందిన ఇంటికి ఎదురుగా ఉన్న చేపల నాగిరెడ్డి అలియాస్ నాగరాజు అనే యువకుడు హత్యచేసినట్లు శుక్రవారం పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. హత్యచేసింది చేపల నాగిరెడ్డి అలియాస్ నాగరాజు అని పోలీసులు అరెస్టుచేసి చూపించిన దానికి గ్రామస్తులు అయోమయానికి గురవుతున్నారు. గ్రామంలో ఎక్కడ చూసినా హత్యచేసింది ఒక్కరు కాదేమో..? ముగ్గురు వ్యక్తులు ఉన్నారేమో..? ఒక్కరిచేత హత్యచేసేందుకు ఉందా..? అని పలురకాలుగా చర్చించుకుంటున్నారు. దీనితోపాటు చనిపోయిన జిల్లెడేకుల నాగరాజు వయస్సు, హత్యచేసిన చేపల నాగిరెడ్డి వయస్సు ఒకటేనని దానితోపాటు కాయకష్టం చేసుకొని బలంగా నాగరాజును ఒక్కడే హత్యచేసేందుకు అవకాశమే లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. ముద్దాయి చేపల నాగిరెడ్డితోపాటు మరో ఇద్దరు కలిసి హత్యచేసుంటారేమోనని గ్రామస్తులు గుసుగుసలాడుకుంటున్నారు. అలాగే చనిపోయిన జిల్లెడాకుల నాగరాజు గ్రామంలో మంచిపేరు ఉన్నట్లు గ్రామస్తులు తెలుపుతుంటే మరోపక్క పోలీసులు చనిపోయిన జిల్లెడాకుల నాగరాజు మంచివ్యక్తికాదని చెప్పడంతో ప్రజలు అయోమయానికి గురయ్యారు. మృతుడు జిల్లెడాకుల నాగరాజు ప్రతిరోజు కూలిపనిచేస్తూ ఆర్థికంగా నిలదొక్కుకునే సమయంలో ఇలాంటి దారుణ హత్యకు గరికావడం ప్రజలు జీరించలేకపోతున్నారు. జిల్లెడాకుల నాగరాజును హత్యచేసేందుకు కాంట్రాక్టుతీసుకొని చంపివేసుంటారేమోనని అనే కోణంలో ప్రజలు గుసగుసలాడుతున్నారు. పోలీసులు ముద్దాయిని అరెస్టు చూపించడంతో గ్రామంలో ఎక్కడ చూసినా.. అరెస్టుపై తీవ్ర విమర్శలు వినిపిస్తూనే ఉన్నాయి. దీనితోపాటు ఈ హత్యకేసులో లక్షలాది రూపాయలు తారుమారు జరిగి ఉంటాయోమని ప్రజల చర్చించుకోవడం జరుగుతుంది. అయితే పోలీసులు ముద్దాయిని అరెస్టు చూపించి కేసు ఇంకా పూర్తికాలేదని ఇంకా విచారణ చేస్తామని ఎవరినీ వదిలిపెట్టే పరిస్థితి లేదని తెలపడంతో ప్రజల్లో మరింత ఆందోళనలకు గురిచేస్తుంది. కేసు పూర్తయినట్లా..? లేక ఇక్కడికే ముగింపు పలికినట్లా..? అనే అనుమానాలు కలిగిస్తూనే ఉన్నాయి. చివరికి ఈ హత్యకేసు ఎలాంటి మలుపులు తిరుగుతుందో వేచిచూడాలి ఉంది.



మృతిచెందిన జిల్లెడాకుల నాగరాజు (ఫైల్‌ఫోటో)

# క్రైమ్ స్పాట్



పట్టుబడ్డ పేకాట రాయుళ్లతో ఎస్ఐ మల్లికార్జున, సిబ్బంది

## పేకాట ఆడుతున్న 11మంది అరెస్టు

### - రూ.1,55,660లు, 10 బైక్‌లు స్వాధీనం

**బండి ఆత్మకూరు రూరల్, మేజర్‌న్యూస్:** పేకాట ఆడుతున్న 11మంది వ్యక్తులను అరెస్టు చేసి వారివద్ద నుండి - రూ.1లక్ష55వేల 660లు స్వాధీనం - బండి ఆత్మకూరు ఎస్ఐ మల్లికార్జున తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు మండలంలోని జీసి పాలెం గ్రామ సమీపాన నల్లమల ఫారెస్టు దగ్గరలో మొండి కట్ట చెరువు వద్ద పేకాట ఆడుతున్న సమాచారం మేరకు తన సిబ్బంది దాడి చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో పేకాట ఆడుతూ 15మంది వ్యక్తులలో 11 మందిని అరెస్టు చేశామని వారివద్ద నుండి 10 మోటారు సైకిళ్ళు, 7 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. పట్టుబడి 11మంది వ్యక్తులకు శనివారం స్టేషన్‌కు తీసుకెళ్లి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పరారైన నలుగురు వ్యక్తులను త్వరలోనే పట్టుకుంటామని సూచించారు. అలాగే మండలంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగినా తమ దృష్టికి తీసుకు రావాలని పోలీసుశాఖ ప్రజలకు అండగా నిలబడుతుందని ఎస్ఐ మల్లికార్జున ఈ సందర్భంగా తెలిపారు. వీరితో పాటు ఏఎస్ఐ అక్బర్, సిబ్బంది శివలింగం తదితరులు వున్నారు.

## ట్రాక్టరు బోల్తా పడి వ్యక్తి మృతి



బోల్తా పడ్డ ట్రాక్టర్

**చాగలమర్రి, మేజర్‌న్యూస్ :** మండలంలోని చింతలచెరువు గ్రామంలో పొలం పనుల నిమిత్తం ట్రాక్టరులో వెలుతున్న లక్ష్మీనారాయణ రెడ్డి (47) ప్రమాదవశాత్తు ట్రాక్టరు బోల్తాపడ్డంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణరెడ్డి శనివారం తెల్లవారుజామున ట్రాక్టరు తీసుకుని పొలం దున్నేందుకు బయల్దేరారు. పొలాల రస్తాలో ధాన్యం ఆరవేయడంతో పక్కకు వెళ్లేందుకు ప్రయత్నించడంతో ట్రాక్టరు ప్రమాదవశాత్తు బోల్తాపడింది. దీంతో ట్రాక్టరులోని లక్ష్మీనారాయణరెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు సంతానం ఉన్నారు. మృతుడి కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వివరించారు.

## లక్ష్మీనారాయణరెడ్డి మృతి తీరని లోటు



**చాగలమర్రి, మేజర్‌న్యూస్ :** మండలంలోని చింతలచెరువు గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణరెడ్డి శనివారం జరిగిన ట్రాక్టరు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆళ్ళగడ్డ నియోజకవర్గ టిడిపి నాయకులు భూమా విఖ్యాత్రెడ్డి గ్రామానికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి కుటుంబీకులకు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసారు. లక్ష్మీనారాయణరెడ్డి మృతి పార్టీకి తీరని లోటు అని తెలిపారు.

## వ్యక్తి అనుమానస్పద మృతి

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:**(ఎమ్మిగనూరుకు చెందిన సతీష్(46) నగరంలోని బాలాజీ హోటల్‌లో అనుమానస్పదంగా మృతిచెందారు. ఎమ్మిగనూరు చెందిన పద్మావతి భర్త సతీష్ రెండురోజుల క్రితం కర్నూలుకు వచ్చాడు. శుక్రవారం రాత్రి 10.30గంటలకు బాలాజీ హోటల్‌లో రూమ్‌లోకి వెళ్లి గడియ వేసుకొని మృతిచెందాడని లాడ్జి మేనేజర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు టుటౌన్ సీఐ ఖాన్ తలుపులు తొలగించారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. భార్య పద్మావతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## తెలంగాణ మద్యం పట్టివేత

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** గద్వాల జిల్లా ఇటిక్యాల మండలానికి చెందిన లక్ష్మారెడ్డి, బండిఆత్మకూరు మండలానికి చెందిన వెంకటరమణగౌడ్‌లు కర్నూలు ఆర్టీసీ బస్టాండు వద్ద తెలంగాణ మద్యం విక్రయిస్తుండగా 4వ పట్టణ ఎస్ఐ మధుసూధన్ దాడులు నిర్వహించారు. శనివారం ఉదయం ఆర్టీసీ బస్టాండు వెనుక మద్యం విక్రయిస్తుండగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 100మద్యం బాటిళ్లు పట్టుకొని వారిని అరెస్టు చేశారు.

సూర్య



### ప్రజా సంక్షేమం ఆంధ్ర రాష్ట్ర భావితరాల భవిష్యత్తు

# చంద్రబాబుతోనే సాధ్యం

- అవినీతి పాలన పోవాలంటే బాబు రావాలి
- యువత, ప్రజల అండదండలే టీడీపీ గెలుపుకు నాంది
- ఇంటింటి ప్రచారంలో ప్రజల నుండి అపూర్వ ఆధరణ
- నంద్యాల జిల్లా పార్లమెంట్ టీడీపీ ఇంచార్జి మాండ్ర

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** ఆంధ్ర రాష్ట్రంలో యువత, ప్రజలు బాగుపడాలంటే రాష్ట్రానికి అవినీతి పాలన అందిస్తున్న జగన్‌మోహన్ రెడ్డి పోవాలి చంద్రబాబు రావాలని నంద్యాల టీడీపీ పార్లమెంట్ ఇంచార్జి మాండ్ర శివానంద రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని 80 బన్నూరు గ్రామంలో టీడీపి మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు యాదవ్, నాయకులు పరమేశ్వర రెడ్డి, అశోక్‌రెడ్డిల ఆధ్వర్యంలో చంద్రబాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నంద్యాల టీడీపీ పార్లమెంట్ ఇంచార్జి మాండ్ర శివానంద రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై రాష్ట్రానికి చంద్రబాబు చేసే మేలుల మానిఫెస్టోను 80 బన్నూరు గ్రామంలో ఇంటింటికి తిరిగి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈరోజు 80 బన్నూరు గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని ఇంటింటికి తిరిగి నిర్వహించామని ఈ ప్రచారంలో ప్రజల నుండి అపూర్వ ఆధరణ లభించిందని ఆయన అన్నారు. ఈ ఆధరణ ఈ ఉత్సాహం చూస్తుంటే రానున్న సార్వత్రిక ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం తప్పదని ఆయన అన్నారు. చంద్రబాబు నాయుడుతోనే ప్రజా సంక్షేమం భావితరాలకు భవిష్యత్తు, ఆంధ్ర రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఆయన తెలిపారు. మానిఫెస్టోలో తెలిపిన విధంగా మహాశక్తి ఆడబిడ్డ నిధి పథకం ద్వారా 18 సంవత్సరాలు నిండిని ప్రతి ఆడబిడ్డకు రూ.1500లు, దీపం పథకం క్రింద సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితం, తల్లికి వందనం పథకం ద్వారా బడికి వెళ్లే ప్రతి పిల్లవానికి ఇంట్లో ఎంతమంది వుంటే అంతమందికి ఒక్కొక్కరికి సంవత్సరానికి రూ.15వేలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత పథకం క్రింద సంవత్సరానికి రూ.20వేలు, నిరుద్యోగ బృతి రూ.3వేలు, బీసీలకు రక్షణ చట్టం అమలు అవుతుందని ఈ సూపర్ సిక్స్ పథకాలే చంద్రబాబును అధికారంలోకి తీసుకు వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అంతేగాకుండా ఈరోజు చంద్రబాబు, లోకేష్‌కు యువత, ప్రజలలో వస్తున్న ఆధరణ, అండదండలే టీడీపి గెలుపుకు నాంది అని ఆయన అన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పాలన కొనసాగించి రాష్ట్రాన్ని అభివృద్ధి పరచిన సమర్ధుడు చంద్రబాబు నాయుడని మరొక్కసారి మనము ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రిని చేసుకుంటేనే మన భవిష్యత్తు బాగుపడుతుందని ప్రజలకు తెలిపారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలలో ఓటుతో బుద్ధిచెప్పి జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జయసూర్య, క్లస్టర్ కో ఆర్డినేటర్ గిరీశ్వర్ రెడ్డి, జమీల్ బాష, నాగముణి, మద్దిలేటి, నారాయణ రెడ్డి, రమణా రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, శివరామి రెడ్డి, శేఖర్ గౌడ్, ఉస్మాన్ బాష, సంపత్, మన్సూర్, రవికుమార్ యాదవ్, శ్రీనివాసులు నాయుడు, రాముడు, కురేసి, శాలుబాష, మాబాష, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


ఇంటింటికి తిరుగుడూ ప్రజలకు మానిఫెస్టోను వివరిస్తున్న మాండ్ర


అమ్మా చంద్రబాబుకు మీ ఆశీర్వాదం కావాలని వేడుకుంటున్న మాండ్ర

## శ్రీ నరసింహస్వామి ఆలయ ఈవోగా రామాంజనేయులు

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్:** కర్నూలు జిల్లాలోని దేవాదాయ ధర్మదాయ శాఖ సహాయ కమిషనర్ ఎం.రామాంనేయులును అదనపు బాధ్యత కింద శ్రీ నరసింహస్వామి ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా నియమించారు. ఈ మేరకు కమిషనర్ సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. కౌతాళం మండలంలోని ఉరుకుంద గ్రామంలో ఉన్న నరసింహస్వామి దేవాలయం ఈవోగా ఉన్న వాణిని కర్నూలు డివిజన్ జ్యువెలరీ వెరిఫికేషన్ ఆఫీసర్‌గా బదిలీ చేశారు.


ఎం.రామాంజనేయులు

## నల్లధనానికి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ

**– బీజేపీ జిల్లా అధ్యక్షుడు కునిగిరి నీలకంఠ**


మాట్లాడుతున్న కునిగిరి నీలకంఠ

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** నల్లధనానికి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ అని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు కునిగిరి నీలకంఠ విమర్శించారు. శనివారం నగరంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కునిగిరి నీలకంఠ మాట్లాడుతూ జార్ఖండ్ కాంగ్రెస్ పార్టీ ధీరజ్‌స్వాహ్ కార్యాలయంలో ఆదాయపు పన్ను శాఖ రూ.200కోట్లు సీజ్ చేసిందన్నారు. ఇదేమీ కాంగ్రెస్ పార్టీ కొత్తేమీ కాదన్నారు. ఒక్క ఎంపీ కార్యాలయంలోనే రూ.200కోట్లు దొరికాయంటే రాహుల్‌గాంధీ ఇట్లో ఎన్ని కోట్లరూపాయలు ఉంటాయో ఊహించుకోవచ్చన్నారు. ఎలాంటి మచ్చ లేకుండా ప్రపంచ దేశాలు మెచ్చిన ఏకైక వ్యక్తి ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా మీడియా ప్రతినిధి పీటీ.సాయిప్రదీప్, ఉపాధ్యక్షుడు శ్రీరాములుయాదవ్, ఉపేంద్ర, భారత్ పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశానికి కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి హాజరు


గృహ ప్రవేశానికి హాజరైన కోట్ల, టిడిపి నాయకులు

**వెల్దుర్తి రూరల్, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని ఎరుకుల చెరువు శివ నూతన గృహప్రవేశానికి ముఖ్య అతిధిగా కోట్ల జయ సూర్యప్రకాశ్‌రెడ్డి శనివారం హజరైయ్యారు. అనంతరం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మండల నాయకులు, కార్యకర్తలతో సమావేశం అయ్యారు. పార్టీ కార్యక్రమాలు అయిన బాబుష్యూరిటీ....భవిష్యత్తుకు గ్యారంటీ, రాబోయే ఎన్నికల కోసం పార్టీ చేస్తున్న ప్రణాళికలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు టి.బలరాంగౌడ్, నాయకులు బొమ్మన శివశంకర్‌రెడ్డి, లక్కసాగరం లక్ష్మిరెడ్డి, రామచంద్రుడు, మెకానిక్ నారాయణ, బజారు, వీరభద్రుడు, రాఘవేంద్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 11న జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం


మాట్లాడుతున్న కలెక్టర్ జి.సృజన

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** ఈ నెల 11వతేదీ సోమవారం కర్నూలు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి.సృజన శనివారం విలేఖరులకు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వినతులు స్వీకరించడం జరుగుతుందన్నారు. జిల్లా కేంద్రంతోపాటు అన్ని మండల కేంద్రాల్లో, మున్సిపల్ కార్యాలయాల్లో, డివిజన్‌స్థాయిలో కూడా ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## టీడీపీతోనే గ్రామాల అభివృద్ధి

**– మాజీ ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి**

**కల్లూరు, మేజర్‌న్యూస్:** టీడీపీ అధికారంలోకి వస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి అన్నారు. కల్లూరు మండలంలోని బొల్లవరం గ్రామంలో శనివారం బాబుష్యూరిటీ–భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా టీడీపీ జెండా ఆవిష్కరించి ఇంటింటా ప్రచారం చేశారు. చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సర్పంచ్ జయన్నగౌడ్, విజయ్‌కుమార్, బీవీజీ మస్తాన్‌నాయుడు, పీవీ రమణరెడ్డి, మధు, లక్ష్మన్న, జానకిరాముడు, వెంకటేశ్వర్లు, దున్నపోతుల మస్తాన్‌నాయుడు, సురేంద్ర, కల్లూరు మండల అధ్యక్షుడు రామాంజనేయులు, నంద్యాల పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు పార్వతమ్మ, కల్లూరు మాజీ ఎంపీపీ వాకటి మాధవి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు జవ్వాజి గంగాధర్‌గౌడ్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కాసాని మహేష్‌గౌడ్, మైనార్టీ నాయకులు దొడ్డిపాడు బాష, కాశీం, పుసులూరు క్రిష్ణ, మాజీ సర్పంచ్ సుందరం, లక్ష్మిపురం రాధాక్రిష్ణరెడ్డి, శేఖర్, కళ్యాణ్, బస్తిపాడు రాజు, మాజీ ఎంపీటీసీ లక్ష్మన్న, ఐటీడీపీ మధు, రేమడూరు రామనాయుడు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.


పార్టీ జెండావిష్కరిస్తున్న దృశ్యం

## భక్తి శ్రద్ధలతో వనదేవతా పూజలు


వనదేవతా పూజలను చేస్తున్న మహిళలు

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది లోని పర్యావరణ కేంద్రంలో మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో వనదేవతా పూజలను నిర్వహించారు. కార్తీక మాసం చివరి దశకు చేరుకోవడం తో శనివారం మహిళలు ఉసిరి చెట్టు వద్ద వనదేవతకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వనభోజనాలు చేస్తూ స్వామి వార్లకు ప్రత్యేక దీపారాధనలు చేస్తూ పూజలు నిర్వహించారు. వందలాది మంది మహిళలతో పర్యావరణ కేంద్రం కలకలలాడింది.

## వైయస్ భారతి జన్మదిన వేడుకలు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని వైయస్సార్‌సీపీ మహిళల ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి సతీమణి వైయస్ భారతి పుట్టిన రోజు సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి కేక్‌కట్ చేసి మహిళలకు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో చైర్‌పర్సన్ మాబున్నీసా, శశికళారెడ్డి, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


వైయస్ భారతి జన్మదినం సందర్భంగా కేక్‌కట్ చేసి పంచుతున్న ఎమ్మెల్యే

## సూపర్‌సిక్స్ పథకాలతో ప్రజలందరికీ సంక్షేమం : బీసీ


మాజీ ఎమ్మెల్యే బీసీకి స్వాగతం పలుకుతున్న దృశ్యం


కరపత్రాలు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ

**బనగానపల్లె, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలందరికీ సూపర్‌సిక్స్ పథకాలను అందించడం జరుగుతుందని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా శనివారంనాడు బనగానపల్లె మండల పరిధిలోని బీరవోలు, చిన్నరాజుపాలెం తాండ, పసుపల తాండ గ్రామాలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే నారా చంద్రబాబునాయుడు అందించే సంక్షేమ పథకాల గురించి వారికి వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని అప్పుడు చంద్రబాబునాయుడు ప్రజా సంక్షేమం కోసం సుపర్‌సిక్స్ పథకాలను 100శాతం అమలు చేస్తాడని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబాల రామకృష్ణా రెడ్డి, ఆయా గ్రామల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ, ప్రముఖులు

## హనుమాన్ వ్రతానికి హాజరైన ప్రముఖులు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ :** కాక్తీకమాసం సందర్భంగా హనుమాన్ మాలధారులు నిర్వహించిన హనుమాన్ వ్రతానికి ప్రముఖులు పాల్గొన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణ సమీపంలోని హనుమాన్ సర్కిల్ నందు ఏర్పాటు చేసిన హనుమాన్ వ్రతానికి పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ, మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి, గ్రామ పెద్దలు బొమ్మన దశరథరామిరెడ్డి, బొమ్మన శివశంకర్‌రెడ్డి, వైకాపా మండల కన్వీనర్ బొమ్మన రవీంద్రనాథ్‌రెడ్డి, క్రిష్ణగిరి ఎంపిపి వెంకటరామిరెడ్డి తదితరులు హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారి సంకీర్తనలు ఆలకించారు. అనంతరం స్వామి పల్లకిని ఊరేగింపుగా కొనసాగించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ పీఠాధిపతులు చెరుకులపాడు రామాంజినేయులు, అయ్యప్పస్వామి ఆలయ కమిటీ కార్యదర్శి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

### భూమా విఖ్యాత్ ఆధ్వర్యంలో

## భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలోని ఎస్ వి ప్యాలెస్ వీధిలో ఆళ్లగడ్డ తాలూకా టిడిపి యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం భవిష్యత్తు కు గ్యారెంటీ అనే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ వి ప్యాలెస్ వీధిలో ప్రజావేదిక నిర్వహించి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను వివరించారు. అనంతరం ఆయన ఇంటింటికి తిరుగుతూ కరపత్రం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి పల్లె శేఖర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి చాంద్బాషా, మాజీ కౌన్సిలర్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.


ఎస్వి ప్యాలెస్ వీధిలో పథకాలను వివరిస్తున్న దృశ్యం

## జగన్ విజయాన్ని ఎవరూ ఆపలేరు


డిసిప్లేబోర్డును ప్రారంభించిన వైసిపి నాయకులు

**కోసిగి మేజర్ న్యూస్:** రాబోయే ఎన్నికల్లో జగన్ విజయాన్ని ఎవరూ ఆపలేరని జెసియస్ కన్వీనర్ మురళీరెడ్డి అన్నారు. శనివారం చింతకుంట గ్రామంలో ఎమ్మెల్యే బాలనాగరెడ్డి ఆదేశాల మేరకు వైఏపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని చేపట్టారు. జగనన్న ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలే జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపిస్తున్నాయన్నారు. సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు బురద చల్లుతున్నారన్నారు. అనంతరం జెండా ఆవిష్కరణ చేసి సచివాలయంలో పథకాల పట్టికను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పద్మ, ఈరన్న, చింతలయ్య, వెంకటేష్, చిన్నమునయ్య, నరసింహయ్య, రాజేష్, మునిస్వామి పాల్గొన్నారు.

## సిపిఐ కేరళ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు రాజేంద్రన్‌కు నివాళులు




**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కేరళ రాష్ట్ర సమితి కార్యదర్శి కె రాజేంద్రన్ (73) శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. కార్మిక కర్షక వర్గానికి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ , ఏఐవైఎఫ్, ఏఐటియుసి జాతీయ స్థాయిలో పనిచేసి కేరళ రాష్ట్రంలో మూడుసార్లు శాసనసభ్యుడిగా నేడు కేరళలో పరిపాలన చేసినటువంటి ఎల్డిఎఫ్ కన్వీనర్ గా వామపక్ష ఉద్యమానికి అండగా ఉండి పేద ప్రజల పక్షపాతిగా నిరంతరం పోరాటం చేసే పోరాట యోధుడు నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు నాయకుడు అలాంటి నాయకుడు మరణం ప్రజాస్వామ్యానికి తీరనిలోటని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగ నాయుడు,జిల్లా కార్యవర్గ సభ్యులు సుగుణమ్మలు అన్నారు.శనివారం సాయంత్రం బేతంచెర్ల సీపీఐ మండల కార్యదర్శి యన్న భార్గవ్ అధ్యక్షతన కె.రాజేంద్రన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి ఆశయాలను ఆలోచనలను నేడు దేశంలోని యువత ఆదర్శంగా తీసుకొవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి మోట రాముడు సిపిఐ మండల సహాయ కార్యదర్శులు తిరుమలేశు దస్తగిరి, సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉదయ్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకుడు భాస్కర్, అంబాపురం మాజీ ఎంపీటీసీ మెంబర్ బాలస్వామి, సోమన్న, సిపిఐ నాయకులు తిమ్మయ్య నాగేష్, శంకర్ రామ్ దాస్, శివ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ నాయకుల తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల మున్సిపల్ పరిధిలోని 21వ వార్డు ఇన్‌చార్జి అనిల్, సునీత ఆధ్వర్యంలో నిర్వహించిన 191వ రోజు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి పాల్గొని ప్రతిగడపకు తిరుగుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల కరపత్రాలను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా వైయస్సార్ ప్రభుత్వంపై హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పాలన నడుస్తుందని గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజల సమస్యలను పరిష్కరించుకోవడానికి సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేయడమే కాకుండా ప్రతి సంక్షేమ పథకం ప్రజల గడప వద్దకే తీసుకుని వచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రికి దక్కుతుందన్నారు. తెలుగుదేశం నాయకులు సంక్షేమ పథకాలపై ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసిన ప్రజలు నమ్మే పరిస్థితులు లేరని వచ్చే 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో వైయస్సార్ సీపీ జెండా ఎగురుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో చైర్‌పర్సన్ మాబున్నీసా, వైస్ చైర్మన్ పాంషావలి, పట్టణ అధ్యక్షులు పున్నా శేషయ్య, జాకీర్ హుశేన్, ఆప్కో డైరెక్టర్ సుబ్బరాయుడు, కౌన్సిలర్స్ కృష్ణమోహ న్, శాదిక్‌బాషా, రహంతుల్లా, కిరణ్, చెన్నకేశవరాజ్ తదితరులు పాల్గొన్నారు.


సంక్షేమ పథకాల కరపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవి

### కార్తీక శనివారం భక్తులతో కిక్కిరిసిన

## శ్రీ మద్దిలేటయ్య క్షేత్రం

**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** బేతంచెర్ల మండల పరిధిలోని ఆర్ ఎస్ రంగాపురం గ్రామ సమీపంలో వెలసిన ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన శ్రీ మద్దిలేటిస్వామి క్షేత్రం కార్తీక శనివారం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. తెల్లవారుజామున స్వామిఅమ్మవారికి ఆలయ వేదపండితులు ముఖ్య అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు వేకువ జామున అభిషేకాలు, గండా దీపాలు ,పుట్టు వెంట్రుకలు మొక్కులు చెల్లించుకున్నారు. రూముల బాడుగలు,సేవ టికెట్లు,లడ్డు ప్రసాదాలు, లీజుల వసూళ్లు, మొదలగు వాటి ద్వారా రూ. 8,70,061 లక్షలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈ ఓ డి. పాండురంగారెడ్డి ఆలయ చైర్మెన్ బి.సీత రామచంద్రుడు తెలిపారు.



అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణము ఎస్ బి ఐ కాలానికి చెందిన కె.నారాయణ కుమారుడు కె.ఓబులేసు దేవస్థాన అభివృద్ధి నిమిత్తం రూ. లక్ష రూపాయలు విరాళం చెక్కు అందచేసినట్లు తెలిపారు. ధాతకు ఆలయ మర్యాదలతో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందచేశారు.


కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

## జనసేన పార్టీలో చేరిక

**ఆళ్లగడ్డ, మేజర్‌న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణం లోని జనసేన పార్టీ కార్యాలయం లో శనివారం రుద్రవరం గ్రామానికి చెందిన 70 కుటుంబాల వారు స్వచ్ఛందంగా జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వీరిని తాలూకా జనసేన పార్టీ నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. నాగ లింగమయ్య, గౌడ్, చంటి, బన్నీ, హుస్సేన్ భాష, సురేష్, నరసింహ, జాకీర్, నరేష్, హుసేని, బాలస్వామి, ఓబయ్య, నవీన్, మహమ్మద్, ఇలియాస్, రాజు, సూరి, విజయ్, శివ, భార్గవ్, చైతన్య, వెంకటసుబ్బయ్య, జనార్ధన్, బాలి, పి చౌడయ్య, వీరు జనసేన పార్టీ పట్ల ఆకర్షలై పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి, ఇరిగెల సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### మహానందీశ్వరుని సన్నిధిలో

## ఇన్‌కం టాక్స్ అడిషనల్ కమీషనర్ పూజలు

**మహానంది, మేజర్‌న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలో ఇన్‌కం టాక్స్ అడిషనల్ కమీషనర్ మహిదర్ కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు. శనివారం క్షేత్రానికి వచ్చిన వీరికి ఆలయ మర్యాదలతో ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం వారు శ్రీ కామేశ్వరీ సమేత మహానందీశ్వర స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేయగా అధికారులు శేషవస్త్రంతో సన్మానించారు.


మహానంది పుణ్యక్షేత్రంలో అడిషనల్ కమీషనర్‌ను సత్కరిస్తున్న ఈఓ

# చిప్పగిరిలో ఘనంగా అయ్యప్పస్వామి ఊరేగింపు వేడుకలు

### కళశాలతో 50 మంది చిన్నారులు అయ్యప్పకు పూజలు

**చిప్పగిరి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన చిప్పగిరిలో శుక్రవారం రాత్రి యాభై మంది చిన్నారులు,అయ్యప్పస్వాములు లు దేవుళ్ల వేషాధారనలతో గ్రామంలో జడ్పిటిసి విరుపాక్షి స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి చిత్ర పటాన్ని ఊరేగించారు. శుక్రవారం చిప్పగిరి కొండల్లో వెలసిన రాయచోటయ్య దేవాలయం నుండి ఊరేగింపుగా బస్టాండు,అంబెద్కర్ సర్కిల్ మీదుగా హనుమాన్, భోగలింగేశ్వర స్వామి,చెన్నకేశవ స్వామి దేవాలయం వరకు ఊరేగింపు చేపట్టారు. డప్పుళ్లు, మంగళవాయిద్యాలతో అయ్యప్ప స్వాములు పాటలు,భక్తభజన నృత్యాలు చేస్తూ సంభరాలు చేసుకున్నారు. అనంతరం దేవాలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో చిన్నారులు, అయ్యప్పస్వాములు, గ్రామప్రజలు పాల్గొన్నారు.


కళశాలు చేతపట్టిన చిన్నారులతో విరుపాక్షి స్వామి.


అయ్యప్ప స్వామి చిత్రం పటం ఊరేగింపులో జడ్పిటిసి విరుపాక్షి

# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు


కేక్ కట్ చేస్తున్న దృశ్యం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సోనియా గాంధీ పేరుతో కేక్ కట్ చసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాబురావు మాట్లా డుతూ సోనియాగాంధీ దేశ అత్యున్నత ప్రధాని పదవినే తృణప్రాయంగా తిరస్కరించి త్యాగం చేశారన్నారు. పార్టీ కోసం ఆమె చేసిన త్యాగాలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రిమ మూలింటి మారెప్ప, కాంగ్రెస్, అనుబంధ సంఘాల నాయకులు జాన్‌విల్సన్, కరుణాకర్‌బాబు, దామోదం రాధాక్రిష్ణ, జయలక్ష్మి, బతుకన్న, ప్రమీల, వెంకటసుజాత, ఖాజాహుస్సేన్, రియాజ్, లాజరస్, సత్యరాజు, దేవకుమార్, ఉండవల్లి వెంకటన్న, బజాన్న, నాగశేషు, వెంకటరెడ్డి, షేక్‌మాలిక్, శివానంద్, సుబ్రమణ్యం, రాజేంద్రప్రసాద్, అభినాయుడు, వెంకటలక్ష్మి, సారమ్మ, పుష్ప, లలిత, మద్దమ్మ, ఎల్లమ్మ పాల్గొన్నారు.

# నేడు బ్రాహ్మణ కార్తీక వన భోజనాలు


కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్:** కర్నూలు నగర బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక వనభోజన కార్యక్రమం నిర్వహించనున్నారు. నగరంలోని సంకల్‌భాగ్ హరిహరక్షేత్రం శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవాయలంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ మేరకు శనివారం కార్తీక వనభోజన కార్యక్రమ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కల్లె చంద్రశేఖర్‌శర్మ, సంఘం సలహాదారుడు మనోహర్‌రావు, కార్యదర్శి రాజశేఖర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం బ్రాహ్మణ కులస్తుల ఐక్యత పెరగడానికి దోహదపడుతుందన్నారు. కుటుంబ సమేతంగా హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధవప్రభు, ప్రభాకర్‌రావు, శివరాంప్రసాద్, సుదర్శన్‌రావు, సుందరరామశర్మ, మామిళ్ళపల్లి రాజేష్, ఉమేష్, సూర్యనారాయన, దామోదర్, త్రినాథ్, విశ్వేశ్వరశర్మ, దుర్గాప్రసాద్, రవిచంద్రశర్మ, ఆలయ అర్చకులు ప్రసన్నస్వామి, సాయికుమార్, గురురాజా పాల్గొన్నారు.

# ఏఐకెఎస్ జాతీయ సమావేశాలను జయప్రదం చేయండి


వాల్‌పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** కర్నూలులో నగరంలో జరుగబోయే ఏఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్‌వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నాగన్న, ఏపీ రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు చంద్రబాబు, మధుసూధన్, సీఐటీయూ నాయకులు సుధాకర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు చాంద్‌బాష కోరారు. శనివారం మండల కేంద్రమైన ఓర్వకల్లులోనిప్రజా సంఘాల కార్యాలయంలో ఏఐకెఎస్ సమావేశం వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల 70శాతం వ్యవసాయ రంగంపై ఆధారపడిన రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వాలు వ్యవసాయ రంగాన్ని పూర్తి విస్మరించాయని విమర్శించారు. ఈ నెల 15న జరిగే జాతీయ సమావేశాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుల్లయ్య పాల్గొన్నారు.

# ఈనెల 11న అన్నదానం, వక్తృత్వ పోటీలు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలోని ఆదిత్య రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఈనెల 11న కార్తీక కడసోమవారాన్ని పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమంతో పాటు వక్తృత్వపు పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆళ్లగడ్డ మున్సిపల్ చైర్మన్, అంకాళరెడ్డిస్మారక సేవాట్రస్టు చైర్మన్ డా.రామలింగారెడ్డి శనివారం తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటలవరకు భారతీయసంస్కృతిపై వక్తృత్వ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి రూ.3వేలు, రెండవబహుమతి రూ.2వేలు, మూడవబహుమతి రూ.1000 అందజేస్తామన్నారు. పోటీల్లో పాల్గొనే వారికి ఎంట్రీ ఫీజు లేదన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ అవకాశాన్ని ఆళ్లగడ్డ పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డా. రామలింగారెడ్డి కోరుతున్నారు.

# శ్మశాన వాటికలకు వసతులు కల్పించాలి

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని వైయస్సార్ నగర్‌లో ఉన్న హిందూ, ముస్లిం, క్రైస్తవుల కోసం కేటాయించిన శ్మశాన వాటికలకు వసతులు కల్పించాలని కోరుతూ ఆల్‌మేవా జిల్లా గౌరవాధ్యక్షులు అబులైస్, జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్‌లు మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నీసాకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శ్మశాన వాటికలకు చుట్టూ ప్రహరీగోడ లేదని కావున రోడు ప్రహరీలు ఏర్పాటు కోసం మున్సిపల్ ఫండ్స్ నిధులు కేటాయించాలని కోరారు. కాబట్టి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు రఫి, మహబూబ్‌బాషాలు పాల్గొన్నారు.

# ఘనంగా బలిజ, కాపు కార్తీక వనభోజన మహోత్సవం

**- కళ్యాణ మండప నిర్మాణంఎకరా స్థలంలో చేపడతాం**

**- ఐకమత్యంతో ముందుకెళ్లాలి**

**- అధ్యక్షులుశెట్టి విజయకుమార్ పిలుపు**



**ఆళ్లగడ్డ, మేజర్‌న్యూస్:** కార్తిక వన భోజన మహోత్సవం సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలం క్షేత్రంలో యారో కన్స్ట్రక్షన్ సంస్థ అధినేత కాపు బలిజ అన్న సత్రం అధ్యక్షులు శెట్టి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కాపు బలిజ సంఘం ఐక్యమత్యంతో కార్తీక వనభోజన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శ్రీకృష్ణదేవరాయ బలిజకాపు, తెలగ నిత్య అన్నదాన సత్రములో కాపు బలిజ సంఘీయ లసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్రం అధ్యక్షులు శెట్టి విజయకుమార్ మాట్లాడుతూ కళ్యాణ మండప నిర్మానాన్ని రూ.40 లక్షలతో ఎకరా స్థలంలో చేపడతామని చెప్పారు. ఐ క్యమత్యంతో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో తమ బలిజ, కాపు కులస్తుల అభివృద్ధికి సహకారం అందించే పార్టీలకే మద్దతునిస్తున్నా మన్నారు. అనంతరం కుటుంబ సభ్యులు బలిజ సంఘీయులతో వనభోజన కార్యక్రమాలు చేపట్టారు. పలు రకాల వంటకాలతో నిర్వహించారు. అందరూ కలిసి ఆనందోత్సవాల మధ్య గడిపారు. పెద్ద సంఖ్యలో బలిజ, కాపు సంఘీయులుపాల్గొనడం తో పండగ వాతావరణం నెలకొంది. అనంతరం సత్రం క్యాలెండర్ ను ఘనంగా ఆవిష్కరించారు .ఈ కార్యక్రమంలో కర్నూలు ఉమ్మడి జిల్లా టిడిపి మాజీ ఉపాధ్యక్షులు గూదూరు సంజరాయుడు, హైకోర్టు న్యాయవాది బోల బాలాజీ, రాయల్ కాప్స్ చైర్మన్ దేవి నాయుడు, రాము, ఎంపీపీ వీరభద్రుడు, కర్నూలు కోనేటి చంద్రబాబు నాయుడు, కె.ఎస్.ఎస్. కోనేటి వెంకటేశ్వర్లు, చింతల రామకృష్ణ, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలి


దివ్యాంగుడికి ఆర్థిక సహాయం అందజేస్తున్న తాతిరెడ్డి తులసిరెడ్డి

**నంద్యాలకల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని వికలాంగుల కార్యాలయంలో శనివారం వికలాంగుల దినోత్సవం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా న్యాయవాది తులసిరెడ్డి, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ దస్తగిరి, రవికిండర్ గార్డెన్ స్కూల్ అధినేత పడకండ్ల సుబ్రమణ్యం, చైర్మన్ ఆకుమల్ల రహీంలు పాల్గొన్నారు. వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మస్తాన్ వలి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ వికలత్వం శరీరానికే గాని మనసుకు కాదని వికలాంగులందరూ ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలన్నారు. అనంతరం డిఎస్ రసూల్ వందమంది దివ్యాంగులకు బెడ్‌షీట్లు పంపిణీ చేశారు. ఫయాజ్ అన్నదానం చేయగా తులసిరెడ్డి దివ్యాంగుడికి ఆర్థిక సహకారం అందజేశారు. ఈకార్యక్రమంలో చంద్రశేఖర్, కిరణ్‌కుమార్, నబిరసూల్, జీవనజ్యోతి వికలాంగుల సంఘం ఆత్మకూరు అధ్యక్షులు వేణుగోపాల్ పాల్గొన్నారు.

# దివ్యాంగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి..!

**రెండవ రోజు వికలాంగుల హక్కుల పోరుబాట యాత్ర**

**సంపూర్ణ సంఘీభావం తెలిపిన మల్లెల గ్రూప్స్, జై భీమ్ ఎమ్మార్పీఎస్**



**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** దివ్యాంగుల న్యాయపరమైన డిమాండ్లు 6వేలుపెన్షన్, ఇళ్ల స్థలాలు, ఉద్యోగాలు, సబ్సిడీ లోన్లు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే తీర్చాలని, దివ్యాంగులు ఆర్థికంగా అభివృద్ధి బాటలో నడిచే విధంగా ప్రభుత్వాలు సహాయ సహకారాలు అందించాలని మల్లెల గ్రూప్స్ అధినేత డాక్టర్ మల్లెల ఆల్ఫ్రెడ్ రాజుగారు, జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్యలు డిమాండ్ చేశారు. వికలాంగుల హక్కులు చట్టాలు రాయితీ రిజర్వేషన్ల సాధనకై తలపెట్టిన 100 కిలోమీటర్ల పాదయాత్రను ఎమ్మిగనూరు పట్టణంలోని అన్నమయ్య సర్కిల్ నుండి మల్లెల గ్రూప్స్ అధినేత డాక్టర్ ఆల్ ఫ్రెడ్ రాజు, వివిధ ప్రజాసంఘాల నాయకులు, వివిధ పార్టీ నాయకులు జండా ఊపి, వికలాంగుల పోరు బాట యాత్రను ప్రారంభించారు. వారు మాట్లా డుతూ, వికలాంగుల హక్కులు చట్టాలు రాయితులు రిజర్వేషన్లు సాధనకై తలపెట్టిన వికలాంగుల హక్కులు పోరుబాట యాత్ర విజయవంతం కావాలన్నారు. దివ్యాంగులు కూడా రాజకీయాలలో ఎదిగి, చట్ట సభలలో ప్రవేశించాలన్నారు. దివ్యాంగుల 100కిలోమీటర్లు పాదయాత్ర ను తలపెట్టిన దివ్యాంగుల నాయకులు బి.సి. నాగరాజు, రామాంజినేయులు ను అభినందించి, యాత్ర విజయవంతం కావాలని కోరారు. అంతేకాక వికలాంగులకు ఆర్థికం గాను, అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా అధ్యక్షులు ముత్తు సుమాల, జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి గర్జీ హనుమన్న, ఎమ్మిగనూరు నియోజకవర్గం ఇంచార్జి సురేష్ సుమాల, మండల అధ్యక్షులు పెద్దాముష్టి అబ్రహం మాదిగ, కార్యదర్శి ఆదాము, ప్రసాద్,నందవరం మండల అధ్యక్షులు శవాలా బుజ్జి బాబు, ఇంచార్జి చిన్న పోతప్ప, నందవరం మండల నాయకులు శాంతి రాజు, భాస్కర్,న్యూ లైఫ్ స్వచ్ఛంద సంస్థ నిర్వా హకులు సామేలు, డివైఎఫ్ఐ నాయకులు అజీత్, మల్లెల గ్రూప్ సభ్యు లు సతీష్ రంజిత్ సామేల్ సాల్మన్ సురేష్ వివిధ ప్రజా సంఘాల నాయకులు కుల సంఘాల నాయకులు మొదలగువారు పాల్గొన్నారు.

# ఉద్యోగుల వ్యతిరేక విధానాలు అవలంభిస్తే తెలంగాణ గతే

**- ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్.తిమ్మన్న**


మాట్లాడుతున్న ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్.తిమ్మన్న

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లకు రావాల్సిన ఆర్థిక బకాయిలు సుమారు రూ.30వేలకోట్లు తక్షణమే విడుదల చేయకపోతే, ఉద్యోగ ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలు కొనసాగిస్తే తెలంగాణ ప్రభుత్వానికి పట్టిన గతే ఆంధ్రప్రదేశ్‌లో పట్టిస్తామని రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్.తిమ్మన్న అన్నారు. శనివారం నగరంలోని సలాంఖాన్ ఎస్టీయూ భవన్‌లో జిల్లా కౌన్సిల్ సమావేశాలు జిల్లా అధ్యక్షుడు ఎస్.గోకారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిమ్మన్న, పశ్చిమ రాయలసీమ మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి, ఎస్టీయూపూర్వపు అధ్యక్షుడు షన్మూర్తి, రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి గాజుల నాగేశ్వరరావు, రాష్ట్ర అదనపు కార్యదర్శి ప్రసన్నరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్ధన్, ఉపాధ్యాయ వాణి జిల్లా కన్వీనర్ దేవదాసు, ఎన్నికల అధికారిగా అనంతపురం జిల్లా రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఎన్నికల పరిశీలకులుగా సత్యసాయిజిల్లా అధ్యక్షుడు రామ్మోహన్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా హెచ్.తిమ్మన్న మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నటువంటి 13లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లకు రావాల్సిన ఆర్థిక బాయిలు సుమారు రూ.30వేలకోట్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. తక్షణం వాటిని చెల్లించే ప్రయత్నం చేయకపోతే దాని ఫలితం రాబోయే ఎన్నికల్లో చూపించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రతి నెలా 1వతేదీన అందించాల్సిన జీతాలు అందించడం లేదని వాపోయారు. వెంటనే పెండింగ్ బకాయిలు చెల్లించకపోతే తమ సత్తా ఏమిటో చూపిస్తామన్నారు. ఈ సమావేశంలో ఎస్టీయూ నాయకులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి చదరంగం పోటీలు ప్రారంభం

**నంద్యాలటౌన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ చెస్ సంఘం ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా సంఘం నిర్వహణలో శనివారం స్థానిక హనీఫ్ నగర్ లోని రోటరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో నంద్యాల జిల్లా స్థాయి చదరంగం పోటీలు ప్రారంభమయ్యాయి. నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో రోటరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ సుబ్బయ్య, పాలిటెక్నిక్ కాలేజీ లెక్చరర్ విద్యా శ్రీ ,రాష్ట్ర చెస్ సంఘం జాయింట్ సెక్రెటరీ రామ సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ చదరంగం పోటీలలో పాల్గొనడం ద్వారా విద్యార్థులలో ఏకాగ్రత పెరుగుతుందని తద్వారా చదువులలో కూడా రాణించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. నిరంతర సాధన ద్వారా క్రీడల్లో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. ఈ జిల్లాస్థాయి పోటీలలో చూపిన ప్రతిభ ఆధారంగా విజయవాడ, తిరుపతి లలో జరగనున్న రాష్ట్రస్థాయి చదరంగం పోటీలలో పాల్గొనే నంద్యాల జిల్లా జట్టు ఎంపిక చేయడం


పోటీలు ప్రారంభిస్తున్న నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ

జరుగుతుంది అని నంద్యాల జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి తెలిపారు. పోటీలలో దాదాపు 150 మంది చదరంగం క్రీడాకారులు జిల్లా వివిధ ప్రాంతాల నుండి పాల్గొన్నారు.

# కురువలకు ఎన్నికలలో రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

**-8ఎమ్మెల్యేలు, 2 ఎంపీలు, 4 ఎమ్మెల్సీల ఇవ్వాలని డిమాండ్**


పోస్టల్స్ ను విడుదల చేస్తున్న కురువ సంఘం రాష్ట్ర నాయకులు

**గోనెగండ్ల, మేజర్‌న్యూస్ :** కురువలకు అన్ని రాజకీయ పార్టీలు వచ్చే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో రాజకీయ ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా తెలుగు యువతమాజీ ఉపాధ్యక్షుడు, కరువ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ కరువ సాధికారిక కమిటీ జిల్లా కన్వీనర్ వెంకటరాముడు అన్నారు. శనివారం మండల కేంద్రవె మైన గోనెగండ్లలో కురువ సంఘం నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలో అత్యధికంగా జనాభా కలిగిన కురువలకు అన్ని రాజకీయ పార్టీలు తగిన రాజకీయ ప్రాధాన్యత ను కల్పించాలని కోరారు. 8ఎమ్మెల్యే టికెట్లు 2ఎంపీ స్థానాలు, 4 ఎమ్మెల్సీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నెల 26న వ ందనపల్లి ఓ ఏపీ కురువసంఘం సామావేశం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశం నకు దేశంలోని పలు రాష్ట్రల నుంచి ముఖ్యనాయకులు హజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కురువలు విజయవంతం చేయాలని కోరారు. అనంతరం వాల్ పోస్టల్సు్ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కురువ యువజన సంఘం జిల్లా కార్యదర్శి బీరప్ప, సీనియర్ నాయకులు పిల్లిగుండ్ల జయరాముడు, నరసింహులు, రంగన్న, మహేష్ రాము పాల్గొన్నారు.

# పెళ్లి వేడుకలో శ్రీనివాస్‌రెడ్డి



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** మండలంలోని చిన్న తుంభళం గ్రామానికి చెందిన బండారి బసవరాజు కుమారుడు ప్రశాంత్ వివాహానికి శనివారం హాజరై నూతన దంపతులను ఆశ్వీరీదించిన మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ ఇన్చార్జి పాలకుర్తితిక్కారెడ్డి సోదరుడు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస రెడ్డికి వారి కుటుంబసభ్యులు స్వాగతం పలికి వారుశాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ పెళ్ళి వేడుకల్లో టిడిపి సీనియర్ నాయకులు వీరేష్ ధని. చంద్ర. బద్రి .శివ. జాలవాడీముని. హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ జగన్, వై.బాలనాగిరెడ్డి వెంటే వాల్మీకులు

**వైకాపా నాయకుడు అళ్ళప్ప వెల్లడి**

**పెద్దకడుబూరు, మేజర్ న్యూస్ :**(రాష్ట్రముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి. మంత్రాలయం నియోజకవర్గం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి వెంటే వాల్మకీలు అందరు ఉంటామని కంభళదిన్నే గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు బోయ అళ్ళయ్య అన్నారు శనివారం కంభళదిన్నే గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బోయవాల్మ కీలు అందరు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ వైపే మొగ్గుచూపుతున్నారని అంతేకాకుండా 2024వ సంవత్సరంలో మంత్రాలయం నియోజకవర్గం నుంచినాల్గవ సారి వైకాపా తరపున వై. బాలనాగి రెడ్డిని పోటీకి దిగితే మళ్లీ నాల్గవసారిగా ఎమ్మెల్యే గా గేలిపించుకొని అసెంబ్లీకి పంపించి తీరు తామని అయన అన్నారు. అలాగే బోయలు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ వైపు ఉంటారని మరిఏ ఇతర పార్టీల వైపున వెళ్ళమని ఆయన చెప్పారు. కొంత మంది వైయస్సార్ కాంగ్రెసు పార్టీ పై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అలాంటి వారి మాటలు నమ్మి నాయకులు. కార్యకర్తలు ప్రజలు కూడా మోసపోవద్దని ఆయన అన్నారు. అలాగే రాష్ట్రంలో మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగాచూడాలని. అదేవిధంగా మంత్రాలయం నియోజకవర్గం నుంచి వై. బాలనాగిరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.

# ఘనంగా పరిశుద్ధ జన్మోత్సవ ప్రతిష్ట దినం

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ముత్యాలపాడు గ్రామంలో 131వ చర్చి ప్రతిష్ట దినాన్ని శనివారం డిన్నరీ చైర్మన్ రెవరెండ్ వరప్రసాద్ అధ్యక్షతన ముత్యాలపాడు పరిశుద్ధ జన్మోత్సవ చర్చి ఫాదర్ రెవరెండ్ సంజీవరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా చర్చి ప్రతిష్ట వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ప్రత్యేక ఆరాధనను నిర్వహించారు 1893 వ సంవత్సరం డిసెంబర్ 9వ తేదీన అప్పుటి మిషనరీ ఆయన పెడ్రిక్ జెల్ చే ప్రతిష్ఠించబడి రెవరెండ్ డిండి షెఫర్డ్ నిర్మించబడి నేటికీ 131 సంవత్సరములు పూర్తి చేసుకోవడం విశేషం. ఆనాటి నుండి నేటి వరకు నంద్యాల అధ్యక్ష కండపు (ఎస్ పి జి) సంఘం ఆధ్వర్యంలో ప్రస్తుతము సీఎస్ఐ జన్మోత్సవ ఆలయంగా ఎన్నో సేవలను ఎంతమందో మత గురువులను, ఎందరును ప్రవీణులుగా ఈ సంఘ సభ్యులను తీర్చిదిద్దడం విశేషం. ప్రతిష్ట దినోత్సవ, క్రీస్తు జన్మదినం, ల ప్రసంగాన్ని రెవరెండ్ వరప్రసాద్ నంద్యాల అధ్యక్ష ఖండపువైస్ ప్రెసిడెంట్ బోధించారు. అనంతరం గుడి ప్రదక్షణ చేసి ప్రత్యేక



ఆరాధనను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆళ్లగడ్డ డీలరీ చైర్మన్ రెవరెండ్ సునీల్ కుమార్, ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో గురువులు రెవరెండ్ గ్లడ్ స్టన్, రెవరెండ్ చల్లా స్టీఫెన్, రెవరెండ్ గాబ్రియల్, రెవరెండ్ సువార్త బాబు, రెవరెండ్ రంజిత్ సంఘ పెద్దలు క్రైస్తవులు పాల్గొన్నారు అనంతరం చర్చి ఆవరణంలో ప్రేమ విందు భోజనాన్ని ప్రతి ఒక్కరికి అందించారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలను

# ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీపీ

**బేతంచెర్ల, మేజర్‌న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి అన్నారు .శనివారం మండల పరిధిలోని గొర్లగుట్ట, కె కె కొట్టాల గ్రామలలో ఎంపిడిఓ వెంగన్న ఈఓఆర్డీ వెంకట రంగ నాయక్, సర్పంచ్ లు భూషి మాదక్క,పార్వతమ్మల ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న పి ఎమ్ జె జె వై, ఆరోగ్య శ్రీ కార్డు పతకం, గరీబ్ యోజన,పి ఎం జె వై, పి ఎం ఎస్ బి వై బీమా పథకాలను, పి ఎం కిసాన్, కేంద్రప్రభుత్వం ఆధ్వర్యంలో బ్యాంక్ లు ఇస్తున్న సబ్సిడీ పథకాలు,ముద్ర లోన్ లు మొదలగు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి పెడరేషన్ డైరెక్టర్ మురళీకృష్ణ, మండల కన్వీనర్ తిరుమలేశ్వర రెడ్డి,గ్రామస్థులు వెంకటేశ్వర రెడ్డి, గోరుమనుకొండ సర్పంచ్ వెంకటేశ్వర్లు,ఎం ఈ ఓ సోమశేకర్, ఏపిఓ శేషన్న, పంచాయతీ కార్యదర్శి మహబూబ్ భాష,సచివాలయ సిబ్బంది గ్రామస్తులు, వాలేంటరీలు పాల్గొన్నారు.

# విజేతలకు బహుమతులు ప్రధానం

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** గోనెగండ్ల మండల పరిధిలోని హెచ్ కైరవాడి గ్రామంలో దుర్గా భవాని, గోమాత ఆరాధనోత్సవాల సందర్భంగా జరిగిన తాలుక స్థాయి క్రికెట్ పోటీలు జరిగాయి. ఈ పోటీలలో ప్రధమ స్థానంలో నిలిచిన కోడుమూరు జట్టు కు రూ. 12016లు ద్వితీయ స్థానం లో నిలిచిన హెచ్ కైరవాడి జట్టుకు రూ. 6016 లను దేవాలయ నిర్వాహకులు అం దజేశారు. ఈపోటీలలో పలు ప్రాంతాలనుంచి దాదాపు 15 జట్లు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు క్రీడాకారులు పాల్గొన్నారు.


గెలుపొందిన జట్లుతో నిర్వాహకులు

# పాదయాత్రలో భక్తులు పాల్గొని జయప్రదం చేయండి

**అయ్యప్పస్వామి ఆలయ కమిటీ సభ్యులు**

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** గ్రామాభివృద్ధి కొరకు, మండల ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలనే సంకల్పంతో, పంట పొలాల్లో గంగమ్మతల్లి ఎల్లప్పుడు నిండుగా ఉండి రైతుల కళ్ళలో ఆందనబాష్పాలా ఆవిరి కాకూడదనే ఆశతో, వ్యాపారాలు సమృద్ధిగా జరిగి ఎలాంటి విపత్తులు రాకూడదనే ఆశయంతో ఈనెల 11వ తేదిన పట్టణ సమీపంలోని జర్నలిస్టు కాలనీలో వెలసిన శ్రీఅయ్యప్పస్వామి ఆలయం నుండి ఉదయం 7:00 గంటలకు మండల కేంద్రానికి సమీపంలో వెలసిన శ్రీకామేశ్వరిసహిత బ్రహ్మగుండేశ్వర క్షేత్రం వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నామని, కావున ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పాదయాత్రను జయప్రదం చేయాలని అయ్యప్పస్వామి కమిటీ సభ్యులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# గెలుపోటములను సమానంగా తీసుకోవాలి


పోటీలను ప్రారంభిస్తున్న యస్ఐ సతీష్‌కుమార్

**కోసిగి మేజర్ న్యూస్:** ప్రతి క్రీడాకారుడు క్రీడలు ఆడే సమయంలో గెలుపోటములను సమానంగా తీసుకోవాలని యస్ఐ సతీష్‌కుమార్, వైసిపి నాయకులు మాణిక్య రాజు, హొళగుంద కోసిగయ్య, మాజీ జడ్పిటిసి జక్కినగేని వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం కోసిగిలో క్రిస్మస్ పండుగ సందర్భం గా డివిజన్‌స్థాయి క్రీడాపోటీలను ప్రారంభించారు. ఈ పోటీలు గ్లోబల్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఆర్గనైర్‌లు తెలపడం జరిగింది. అలాగే ప్రతి క్రీడాకారుడు క్రీడాస్ఫూర్తితో ఆడి ఆటను ప్రదర్శించాలన్నారు. మొత్తం 30టీంలు ఈపోటీల్లో పాల్గొంటు న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు రాజేష్, లక్ష్మన్న పాల్గొన్నారు.

## పదవుల కోసం కాదు దేశం కోసం

# త్యాగం చేసిన ఘనత సోనియాగాంధీదే

**- కాంగ్రెస్ ఇంచార్జీ నీలకంఠప్ప**

**ఆదోని రూరల్, మేజర్‌న్యూస్ :** సోనియాగాంధీ పదవులు కోసం కాదు దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన ఘనత సోనియా గాంధీదేనని కాంగ్రెస్ ఇంచార్జీ నీలకంఠప్ప పేర్కొన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోనియాగాంధీ 77వ జన్మదినోత్సవాలను పురస్కరించుకొని కాంగ్రెస్ ఇంచార్జీ అధ్యక్షతన నిర్వమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణాలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సోనియాగాంధీ పదవులను ఆశించేవారు కాదని, దేశ ప్రధాని అయ్యే అవకాశం ఉన్న ఇతరులకు కల్పించిన ధీరోత్తమరాలు త్యాగమూర్తి అని కొనియాడారు. ఏపిలో కూడ పార్టీని బలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కార్యదర్శి మారుతి రావు, సీనియర్‌నాయకులు సాయినాథ్, నూర్ అహ్మద్, యువనాయకులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య



# సంఘమేశ్వరంలో భక్తుల కోలాహలం

## – విచ్చలవిడిగా తెలంగాణా ఇంజన్ బోట్ల ప్రయాణం

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** కార్తీక మాసం కావడంతో సంఘమేశ్వరం భక్తులతో కిక్కిరిసిపోయింది. కృష్ణా నదిలో భక్తులు పుణ్యస్నానాలు చేసి నదీ తీరం వెంబడి కార్తీక దీపాలు వెలిగిస్తున్నారు. దీంతో సంఘమ తీరంలోని పుష్కర ఘాట్ భక్తులతో నిండిపోయింది. అనంతరం సంఘమేశ్వరంలోని వేపదారు శివలింగానికి పూజలు చేశారు. నదీ జలాల నుంచి వేపదారు శివలింగం పూర్తిగా బయట పడటంతో కార్తీక మాసం కావడంతో భక్తుల తాకిడి అధికమైంది. ప్రతిరోజు సంఘమేశ్వరానికి భక్తులు వచ్చి కార్తీక పూజలు చేస్తున్నారు. దీంతో ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోతుంది. ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామ శర్మ ఆధ్వర్యంలో క్షేత్రంలో నిత్య పూజలు జరుగుతున్నాయి. జిల్లా నలుమూలల నుంచే కాకుండా తెలంగాణా ప్రాంతం నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారు.


కృష్ణా నదిలో స్నానం చేస్తున్న భక్తులు


సోమశిలకు వెళ్తున్న ఇంజన్ బోట్లు

**విచ్చలవిడిగా కృష్ణా నదిలో తెలంగాణా బోట్ల సంచారం**

కృష్ణా నదిలో గతంలో బోట్ల యజమానులకు గొడవలు జరుగడంతో జిల్లా అధికారులు ఇరు రాష్ట్రాల బోట్ల యజమానులను పిలిపించి పంచాయతీ తెగేంత వరకు ఇరు రాష్ట్రాల బోట్లు తిరుగరాదని ఆదేశాలు జారీ చేశారు. దాదాపు ఈ పంచాయతీ జరిగి 11 నెలలు కావస్తుంది. అయితే జిల్లా అధికారుల ఆదేశాల మాకు ఏ మాత్రం పట్టవని తెలంగాణాకు చెందిన ఇంజన్ బోట్ల యజమానులు విచ్చలవిడిగా సంఘమేశ్వరం వద్దకు వచ్చి భక్తులను ఎక్కించుకుపోవడం జరుగుతుంది. ప్రతిరోజు ఇలాగే చేస్తున్నారని స్థానికులు తెలిపారు. ఇంజన్ బోట్లలో ఎలాంటి లైఫ్ జాకెట్లు, భద్రతలు లేకుండానే ప్రమాదకర స్థితిలో భక్తులను తరలిస్తున్నారు. ఒక్కొక్క భక్తుని నుంచి రూ.300 నుంచి రూ.500 వరకు వసూలు చేస్తున్నారు. ఇంజన్ బోటులో పరిమితికి మించి అధిక సంఖ్యలో భక్తులను తరలిస్తున్నారు. ఈ తతంగమంతా పోలీసులకు తెలిసినా పట్టించుకోవడం లేదని సంఘమేశ్వరానికి చెందిన పలువురు తెలిపారు. కేవలం తెలంగాణా ఇంజన్ బోటుదారులకు మాత్రమే అనుమతులు ఇస్తున్నారని సంఘమేశ్వరానికి చెందిన బోట్లను నదిలో తిప్పడానికి అనుమతులు ఇవ్వడం లేదని గ్రామానికి చెందిన తిక్కస్వామి తెలిపారు. గత 11 నెలల నుంచి ఇంజన్ బోట్లు తిప్పకపోవడంతో పూట గడవటం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కళ్ల ముందే ఆంధ్రలోని సంఘమేశ్వరం వద్దకు వచ్చి తెలంగాణా బోట్లలో భక్తులను ఎక్కించుకుపోతుంటే ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఈ ఇంజన్ బోట్ల సమస్యను పరిష్కరించాలని వారు కోరారు.

# శతాధిక వృద్ధుడు మొలగవల్లి గొల్ల గోపిని నౌనేపాటి మృతి

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** ఆలూరు మండలం మొలగవల్లి గ్రామానికి చెందిన గొల్ల గోపిని నౌనేపాటి(105)శుక్రవారం అనారోగ్య కారణాలతో మరణించారు. గ్రామంలో అత్యధిక వయసు ఉండి జీవించిన గోపినినౌనేపాటి,భార్య నాగమ్మ దంపతులకు నలుగురు కుమారులు,ఇద్దరు కూతుర్లు.అయితే దాదాపు 105 ఏళ్ల పాటు జీవించి అనారోగ్యంతో మరణించడంతో కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు.అయన భార్య నాగమ్మకు కూడా దాదాపు వంద ఏళ్లు ఉండవచ్చని కుటుంబ సభ్యులు తెలిపారు.అయన జీవించి ఉన్నంతకాలం ఎటువంటి ఆరోగ్య సమస్యలు లేవని పది ఏళ్ల క్రితం వరకు పొలానికి వెళ్లి వచ్చేవారని భార్య భర్తలు ఇద్దరూ ఒకరికొకరు తోడూనీడగా ఉంటూ జీవించారని తెలిపారు. వారు తమ మనుమలకు మనుమళ్లను కూడా చూశారని దేవుడు వారికి ఇంత పెద్ద ఆయుష్షు ఇవ్వడం సంతోషదాయకమని గ్రామస్థులు రంగయ్య,బసన్న, గోపాల్ ,ఈరన్న,నాగప్పలు తెలిపారు. గ్రామంలో వంద ఏళ్లకు పైగా జీవించి మరణించిన గోపిని నౌనేపాటిని కడసారి చూడడానికి గ్రామ ప్రజలు తండోప తండోపాలుగా తరలివచ్చారు.


మరణించిన శతాదిక వృద్ధుడు గొల్ల గోపిని నౌనేపాటి(ఫైల్)

## అగ్రహారం ఆంజనేయస్వామి దేవాలయంలో

# ఘనంగా కార్తీక దీపోత్సవం

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** కార్తీక మాసంలో భాగంగా అగ్రహారం ఆంజనేయస్వామికి చివరి శనివారం కార్తీక దీపోత్సవ కార్యాక్రమం ఘనంగా నిర్వహించారు. అగ్రహారం ఆంజనేయస్వామి సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన దీపోత్సవ కార్యాక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై య్యారు. స్వామి వారికి పంచామృతాభిషేకం మహా మంగళారతి పూజలను ప్రత్యేకంగా చేశారు.దేవాలయ ప్రాంగణంలో ఆంజనేయస్వామి నామం, శివుడు, స్వస్తిక్, ఆంజనేయస్వామి, త్రిశూలం వివిధ ఆకృతిలతో ఏర్పాటు చేసిన దీపాలను భక్తులు వెలగించారు. దీపాల కాంతులతో దేవాలయ ప్రాంగణం శోభిల్లింది. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు.





ఆకృతిలో ఏర్పాటు చేసిన దీపాలను వెలగిస్తున్న భక్తులు

# టీడీపీ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

## – టీజీ భరత్

## – భారీగా తెలుగుదేశం పార్టీలోకి చేరికలు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** యువతకు మంచి భవిష్యత్తు కావాలంటే తెలుగుదేశం పార్టీ వచ్చే ఎన్నికల్లో గెలవాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి టీజీ భరత్ అన్నారు. శనివారం నగరంలోని మౌర్య ఇన్‌లో హెచ్‌డీఆర్‌యూత్ నాయకులు శివ ఆధ్వర్యంలో జనార్ధన్‌తోపాటు భారీగా యువకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతరం 6వవార్డుకు చెందిన మాలిక్‌బాషతోపాటు పలువురు స్థానికులు టీడీపీ నేత ఇబ్రహీం ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. టీజీ భరత్ వారిరకి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పారీకి మద్దతు ఇచ్చి యువకులు సరైన నిర్ణయం తీసుకున్నారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితులను యువత అర్థం చేసుకొని ప్రజల్లో కూడా చైతన్యం తీసుకరావాలని కోరారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితే యువత భవిష్యత్తుకు మంచి మార్గం తీసుకవస్తారన్నారు. ఇక కర్నూలులో తాను ఎమ్మెల్యే అయితే ఈ ప్రాంతం రూపురేఖలు మారుస్తానని హామీ ఇచ్చారు. కర్నూలుకు వివిధ కంపెనీలు తీసుకవచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. తనకు ఒక అవకాశం ఇవ్వాలని ప్రజలకు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో శ్రీకాంత్, కిరణ్, నవీన్, ముక్తియార్, శంకర్, అనిల్, వినోద్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు మెహబూబ్, విజయలక్ష్మి, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.


టీజీ భరత్‌తో సమక్షంలో పార్టీలో చేరిన యువకులు


టీజీ భరత్‌తో సమక్షంలో పార్టీలో చేరిన యువకులు

# అహోబిలంలో శాంభవి పూజలు

**ఆళ్ళగడ్డ, మేజర్‌న్యూస్ :** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం లో శాంభవి పూజలు నిర్వహించారు. ఎగువ, దిగువ అహోబిలంలో కొలువుదీరిన నరసింహ స్వామిని, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.12 సంవత్సరాల క్రితం సూర్య నంది క్షేత్రంలో శాంభవి ఒక వెలుగు వెలిగి%శీ%ది. అనంతరం జరిగిన పరిణామాలతో ఆమె సూర్య నంది క్షేత్రాన్ని వదిలి వెళ్లడం జరిగింది. హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో ఆమె ఉండడం జరిగింది. అహోబిల క్షేత్రాన్ని దర్శించుకున్న తర్వాత ఆమె తాలూకా జనసేన నాయకులు ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి నివాసానికి చేరుకున్నారు. అక్కడ ఆయన గృహంలో పూజ నిర్వహించి ఆశీర్వాదాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ సూర్యనంది క్షేత్రానికి త్వరలోనే రావడం జరుగుతుందన్నారు. ఆనాడు వీరబ్రహ్మేంద్రస్వామి పర్యటనలో భాగంగా సూర్య నంది క్షేత్రంలో నిద్రించారని ఆ ప్రాంతానికి వీర భోగ వసంతరాయులుగా తిరిగి వస్తానని వీరబ్రహ్మేంద్రస్వామి చెప్పడం జరిగిందన్నారు. ఆయన రాక కోసం అక్కడ ఏర్పాట్లను చేస్తామన్నారు.

# ఘనంగా వైఎస్ భారతి జన్మదిన వేడుకలు

**కల్లూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి సతీమణి వైఎస్.భారతి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం నగరంలోని వైసీపీ కార్యాలయంలో కర్నూలు, నంద్యాల జిల్లా వైసీపీ అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, బీవై.రామయ్యల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. వైఎస్.భారతిరెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యేలు హాఫీజ్‌ఖాన్, సుధాకర్‌బాబు, కంగాటి శ్రీదేవమ్మ, మాజీ ఎంపీ బుట్టా రేణుక, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ ఎస్వీ విజయమనోహరి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న దృశ్యం

# విద్యార్థులను అభినందించిన జిల్లా ఎస్పీ

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** మలేరియా దేశ రాజధాని కౌలాలంపూర్‌లో ఈ నెల 3వతేదీన నిర్వహించిన అంతర్జాతీయ యూసీఎంఎస్ అబ్కాస్ పోటీల్లో కర్నూలు రైమ్స్ అకాడమీకి చెందిన 12మంది విద్యార్థులు పాల్గొని గ్రాండ్ ఛాంపియన్, ఛాంపియన్, రన్నరప్‌లు విజయం సాధించారు. ఈ మేరకు శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ విద్యార్థులను అభినందించి వారిలో స్ఫూర్తి నింపారు. ఈ కార్యక్రమంలో రైమ్స్ అకాడమీ డైరెక్టర్ రూప, టీచర్లు యమునా, భార్గవి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న ఎస్పీ జి.కృష్ణకాంత్

# బాబు ష్యూరిటీ... భవిష్యత్తుకు గ్యారెంటీపై ప్రచారం

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నంద్యాల నియోజకవర్గ ఇన్‌చార్జి ఫరూక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ ఆధ్వర్యంలో 38వ వార్డు వైయస్సార్ నగర్‌లో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీపై ప్రజలకు బుగ్గరాముడు, మహేష్‌బాబు, రమేష్‌రెడ్డిలు పాల్గొని ప్రజలకు వివరించారు. 28వ వార్డు బూత్ ఇన్‌చార్జి తలారి వెంకటసుబ్బయ్య నేతృత్వంలో ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో విజయ్‌కుమార్, హుశేన్, రమణ, రాము, నారాయణ, స్వామి, తదితరులు పాల్గొన్నారు.


బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కరపత్రాలను అందజేస్తున్న తెలుగుదేశం నాయకులు